కళలను ఆదరించు RNI APTEL/2013/52784 సమాజాన్ని సేవించు

# జాబిలి

తెలుగు మాసపత్రిక

సంపుటి : 04 సంచిక : 04 పేజీలు : 36 ఏప్రిల్ - 2016

వెల : 15/-




ఫోకస్ : కడప ఉక్కు - రాయలసీమ హక్కు..!!

- పుట్టా పెద్ద ఓబులేసు

మహనీయులు : ఆదర్శప్రాయుడు డా॥ అంబేద్కర్

- జాబిలి

కథ : రెండో బాల్యం - నండూరి సుందరీ నాగమణి

సంవీక్షణ :

ఓస్వాభిమాని అంతర్మథనం "తడియారని స్వప్నం"

- డా॥ రాధేయ

# జాబిలి

తెలుగు మాసపత్రిక

సంపుటి : 04
సంచిక : 04 పేజీలు : 36
ఏప్రిల్ - 2016 రూ. 15 /-


## ఈ నెల జాబిలిలో...


సంపాదకీయం

మన సంస్కృతికి ఆది... ఉగాది !

వ్యాసాలు

ఫోకస్ : కడప ఉక్కు - రాయలసీమ హక్కు...!! - పుట్టా. పెద్ద ఓబులేసు

నారీభేరి : మహిళలపై హింసకు అంతమెప్పుడు ? - పొత్తూరి ప్రేంపావని

మహనీయులు : ఆదర్శప్రాయుడు అంబేద్కర్ - జాబిలి

సమీక్ష : ఆశావహ దృక్పథానికి ప్రతీకగా నిలిచిన "ఆకాశం అందుతోంది" - కిలపర్తి దాలినాయుడు

స్మృతి : అద్దేపల్లి - స్మృతులు - అనుభూతులు ! - అవధానుల మణిబాబు

: జాబిలి వార్తలు :

(1) ఆహుతులను అలరించిన జాబిలి కవిసమ్మేళనం

(2) చదువే ఉన్నత మార్గానికి నాంది

(3) జాతి సమైక్యతకు ప్రతీక భారతదేశం

చరిత్ర : ఆంధ్రభోజుడు కృష్ణదేవరాయులు - జాబిలి బృందం

యువలోకం : పావన నవజీవన బృందావన నిర్మాతలు - వి.శాంతి ప్రబోధి

సంవీక్షణ : ఓస్వాభిమాని అంతర్మథనం - "తడియారని స్వప్నం" - డా॥ రాధేయ

ఆరోగ్యం : మన దంతాలకు 'స్కేలింగ్' ఎందుకు... ? - డా॥ ఎ.స్వాతి

ఆధ్యాత్మికం: మనసే మంచి జీవితానికి మూలం - రాజయోగిని డా॥ హేమలత సిస్టర్

కథ

రెండో బాల్యం - నండూరి సుందరీ నాగమణి

బాలసాహిత్యం

వెన్నెల - యమున

వానల్లు కురవాలి - సేకరణ - ఆయేషా

నిధికి దారి - కె.కె. రఘునందన

కవితలు

అంతా ఒక్కటే - రాయవరపు సరస్వతి

ఏడిండ్లకొక్క దీపం - ఎం.డి. అష్మద్

నిప్పు నిశ్శబ్దం - నిఖిలేశ్వర్


## సంపాదకీయం

# మన సంస్కృతికి ఆది... ఉగాది !

తెలుగు భాష, సాహిత్య, సంస్కృతికి ఆది.. ఉగాది,
ఎన్ని ఉగాదులు కాలగర్భంలో కలిసిపోయినా
ప్రతి ఉగాది అప్పుడే ఉదయించిన సుర్యుడల్లే
క్రొంగొత్తగా తెలుగింట ముంగిట వేప పువై విరబూస్తూనే ఉంది,
చెరుకుగడల తీపిని పంచుతూనే ఉంది,
అయితే ఉగాదిని మునిపటిలా మనం ఆస్వాదిస్తున్నామా...
పచ్చని తెలుగు నేలపై కాంక్రీట్ రోడ్డులు సిమెంట్ బంగ్లాలు పెరుగుతూనే ఉన్నాయి,
మామిడి చెట్లు, వేపచెట్లు కనుమరుగై ప్లాస్టిక్ తోరణాలు వాడుతున్నాయి,
కోలాట చెక్కభజనలు మరిచిపోయి, టీవీలు, సినిమాలకు పరిమితమవుతున్నాము
బంధుమిత్రులంతా కలిసి జరుపుకొనే ఉగాదిని
వ్యాట్సాప్‌లు, ఫెస్‌బుక్‌లలో శుభాకాంక్షలు షేర్ చేసి సరిపుచ్చుకుంటున్నాము,
పిండివంటలు, తీపి గారెలు ఇంటిలో చేసే ఓపిక లేక
క్యాట్రిన్ ఫుడ్ తోనే తృప్తి పడుతున్నాము,
ఆధునిక మునుగులో నిత్యం బిజి – బిజి అంటూ
మనకు మనమే కోల్పోతున్నాము.
మన ముందుతరాలకు మనం అందించే సంస్కృతి ఇదియేనా అంటూ ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకోవలసిన అవసరం ఆసన్నమైంది. అందుకే మనం మారాలి ఎంత ఆధునికమైనా ఆకలివేస్తే అన్నమే కదా తినేది గడ్డి తినము కదా అలాగే మనం చేసే ప్రతి పనిలోను మనల్నిమనం సంస్కరించుకోవాలి. మన భాషను సంస్కృతిని నిలుపుకోవాలి వాటిని భావితరాలకు అందించాలి. ఈ సారి ధుర్మిఖనామ ఉగాది పేరుతో కాస్త భయపెడుతున్నా చంద్రముఖిలా మన జీవితాల్లో కొత్త వెలుగులు తెస్తుందని ఆశిద్దాం. పచ్చని పైరుగాలి పల్లెటూళ్ళలో అందంగా ఆనందంగా ఉగాదిని జరుపుకుందాం ! తెలుగు సంస్కృతికి పట్టంకడుదాం.. !


రచయితల అభిప్రాయాలు, పత్రిక సంపాదకులతో ఏకీభవించబడవు.

ముఖచిత్రం : డాక్టర్ అంబేద్కర్ - విజయభాస్కర్


సంపాదకులు : పేరూరు మల్లిక | గౌరవ సంపాదకులు : జాబిలి జయచంద్ర 'చాంద్‌బాషా' | సహ సంపాదకులు : పి.రాజశేఖర్‌రెడ్డి, డి.రామన్న

Cell : 949199 0313, 9441508510, email : jabilitelugu@gmail.com

# కడప ఉక్కు రాయలసీమ హక్కు !





పుట్టా. పెద్ద ఓబులేసు,
సెల్ - 9550290047

ప్రపంచ చరిత్రను మనం తెలుసుకోవాలంటే పారిశ్రామిక విప్లవానికి ముందు, తర్వాత గా విభజించి మనం అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఇంగ్లాండ్ కేంద్రంగా సంభవించిన పారిశ్రామిక విప్లవంతో ప్రపంచం యొక్క రూపురేఖలే మారిపోయాయి. పారిశ్రామిక విప్లవాన్ని అందిపుచ్చుకొని ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ తదితర ఐరోపా దేశాలు ఏరకమైన అభివృద్ధిని సాధించాయో మనందరం చూస్తూనే ఉన్నాం. ఇక భారత దేశ ప్రగతిని కూడా మనం మదింపు చేయాలనుకుంటే పంచవర్ష ప్రణాళికల ముందు, తరువాత గా మనం అంచనా వేయాల్సి ఉంటుంది. నవ భారత నిర్మాత నెహ్రూ దార్శనికతలో మొదటి ప్రణాళిక వ్యవసాయరంగానికి కేటాయించినప్పటికీ, వెంటనే పారిశ్రామిక రంగం ప్రాధాన్యాన్ని గుర్తించి రెండవ ప్రణాళికను పారిశ్రామిక రంగ ప్రణాళికగా ప్రకటించారు. వలస పాలనతో కుదేలైన భారతదేశానికి మౌళిక వసతులను అభివృద్ధి చేయడం ద్వారా తగిన జవసత్వాలు కల్గించేందుకు అన్ని విధాలా ప్రయత్నించారు. అప్పటి సోవియట్ యూనియన్, బ్రిటన్, జర్మనీ తదితర దేశాల సహకారంతో భారత దేశంలో వెనుకబడిన ప్రాంతాలైన రూర్కెలా(ఒరిస్సా), బొకారో (జార్ఖండ్), భిలాయ్ (ఛత్తీస్‌ఘడ్), దుర్గాపూర్ (పశ్చిమ బెంగాల్) తదితర ప్రాంతాల్లో ఇనుము-ఉక్కు పరిశ్రమల్ని ప్రారంభించి దేశాన్ని క్రింది స్థాయి నుండి అభివృద్ధి చేయడం ప్రారంభించారు. తద్వారా భారతదేశాన్ని ఒక స్వయం సమృద్ధ దేశంగా తీర్చి దిద్దారు, అయితే ఇదంతా గతం. ప్రస్తుతం కూడా స్వాతంత్రానంతర కాలంనాటి భారత దేశానికి, నేటి రాయలసీమ స్థితిగతులకు ఎలాంటి తేడాలేదు. స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలు దాటుతున్నా రాయలసీమలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. పైపెచ్చు రాష్ట్ర విభజన జరగడంతో కష్టాలు మరింత తీవ్రమై పెనంమీద నుండి పొయ్యిలో పడ్డ చందంగా తయారైంది రాయలసీమ పరిస్థితి. ఈ బాలారిష్టాలను తొలగించి రాయలసీమను స్వయం సమృద్ధి చేయడానికి రాయలసీమలో కడప కేంద్రంగా ఒక ఉక్కు కర్మాగారాన్ని స్థాపించడానికి అప్పటి యూపీఏ ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణయించడమే కాదు, దాన్ని విభజన చట్టంలో కూడా చేర్చి చట్టబద్ధత కూడా కల్పించింది. అయితే ఆ నిర్ణయాన్ని నేడు అమలు చేసే ఏలికలు కరువయ్యారు. ఎన్నికల్లో యూపీఏ ప్రభుత్వం ఓడిపోయి, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ ఎన్డీయే ప్రభుత్వ పెద్దల్లో ఉక్కు పరిశ్రమ స్థాపన విషయంలో రవ్వంతైనా చలనం లేదు. మార్చి నెలాఖరులో సమర్పించిన బడ్జెట్‌లో అరకొర నిధులతోనే సరిపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో తీసుకొన్న చొరవ శూన్యం. రాష్ట్ర ప్రభుత్వం నడకలన్నీ ఓటు బ్యాంకు రాజకీయాల చుట్టూ తిరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నెహ్రూ లాంటి దార్శనికత కల్గిన నాయకులెవరైనా రాకపోతారా, ఉక్కు పరిశ్రమ స్థాపించి నన్ను అభివృద్ధి చేయకపోతారా అని ఆశలతో రాయలసీమ ఎదురు చూస్తోంది.

**వనరులు అపారం**

రాయలసీమలో మరీ ముఖ్యంగా కడప ప్రాంతంలో ఉక్కు పరిశ్రమ స్థాపించడానికి కావలసిన వనరులైన భూమి, నీరు, విద్యుశక్తి, రవాణ సౌకర్యాలు మొ॥ అన్ని రకాల అనుకూలతలు ఈ ప్రాంతంలో ఉన్నాయని జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది.

భూమి లభ్యతకు సంబంధించి చూస్తే కడప జిల్లా జమ్మలమడుగు మండలంలో వేమగుంటపల్లి, కొత్తగుంటపల్లి, పి.బొమ్మేపల్లి మొ॥లగు గ్రామాల పరిధిలో 10,761 ఎకరాలు, మైలవరం మండలం ఎం. కంబాలదిన్నె పరిధిలో 4553 ఎకరాలను, చింతకొమ్మదిన్నె మండలం తాడిగొట్ల, కొప్పర్తి పరిధిలో 2927 ఎకరాల భూమి ఫ్యాక్టరీ స్థాపనకు అనువుగా ఉందని జిల్లా అధికారులు నివేదించారు. వీటిలో జమ్మలమడుగు, మైలవరం మండల పరిధిలోని భూమికి సమీపంలో రెండు నీటి రిజర్వాయర్లైన (మైలవరం, గండికోట) నెలకొని ఉండడంతో పాటు, ఫ్యాక్టరీకి కావలసిన విద్యుచ్ఛక్తి నందించేందుకు సమీపంలోనే రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కూడా అందుబాటులో ఉంది. రవాణా సౌకర్యాల పరంగా చూసినా ఇక్కడి నుండి కూతవేటు దూరంలో ముద్దనూరు రైల్వే మార్గం మరియు కడప ఎయిర్ పోర్ట్‌లు ఉన్నాయి. ఇక ఖనిజాల పరంగా చూస్తే ఉక్కు పరిశ్రమ స్థాపించడానికి ప్రధానంగా మాగ్నటైట్, డోలమైట్, సున్నపురాయి వంటి ఖనిజాల లభ్యత చక్కగా ఉండాలి. కడప జిల్లాలోని జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం, కొండాపురం, ఎర్రగుంట్ల, కమలాపురం, పెండ్లిమర్రి మండలాల పరిధిలో నాణ్యమైన సున్నపురాయి లభిస్తోంది. అదే విధంగా జిల్లాలోని పెండ్లి మర్రి, వీరపునాయునిపల్లె, లింగాల, వేముల, పులివెందుల మండలాల్లో డోలమైట్ ఉంది. పొరుగు జిల్లాలైన అనంతపురం మరియు ప్రకాశం జిల్లాలో మాగ్నటైట్ అందుబాటులో ఉంది. విభజన ప్రారంభమైన 6 నెలలలోపు ఉక్కు కర్మాగారం స్థాపిస్తామని ఊదర గొట్టిన ప్రభుత్వం నేడు ఆ దిశగా చిన్నప్రయత్నం కూడా మొదలు పెట్టలేదు. రాష్ట్రంలో కోస్తా ప్రాంతానికి అడిగినవి, అడగని వరాలు కూడా విరివిగా గుప్పిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన, కరువు ప్రాంతమైన రాయలసీమ విషయంలో మాత్రం ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు

వ్యహరిస్తున్నాయి.

**విభజన చట్టం హామీల అమలేదీ...?**

రాష్ట్ర విభజన నేపథ్యంలో వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్న ఆందోళనలు మిన్నంటిన నేపథ్యంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్ విభజన చట్టంలో రాయలసీమ రక్షణకు కొన్ని నిబంధనలు పొందుపరిచింది.

వెనుకబడిన రాయలసీమ, ఉత్తరకోస్తా ప్రాంతాలకు కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని చట్టంలో సెక్షన్ 46 సబ్ సెక్షన్ (3) స్పష్టంచేస్తోంది. గతంలో బుందేల్ ఖండ్ ప్రాంతానికి ఇచ్చిన తరహాలో గానీ, ఒరిస్సాలోని "కోరాపుట్-బోలంగీర్-కలహండి" (కెబికె) ప్రాంతానికి ఇచ్చిన తరహాలోగానీ ఉంటుందని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2014 ఫిబ్రవరి 20వ తేదీన రాజ్యసభలో ప్రకటించారు. అదే విధంగా రాయలసీమ ప్రాంతంలోని హంద్రీ-నీవా, తెలుగుగంగ, గాలేరు-నగరి సాగునీటి ప్రాజెక్టలను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని చట్టంలోని 11వ షెడ్యూలు స్పష్టం



చేస్తోంది. ఇక ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయానికికోస్తే రాష్ట్ర విభజన జరిగిన రోజు నుండి ఆరు నెలలలోపు స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో కడప జిల్లాలో సమీకృత ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని చట్టంలో 70వ పేజీలో, 13వ షెడ్యూలులో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. ఈ మేరకు 2014 మే 24, 25వ తేదీలలో సెయిల్ అధికారుల బృందం కడప జిల్లాలో పర్యటించింది. వారు క్షేత్రస్థాయి వివరాలన్నిటిని పరిశీలించి, ఒక నివేదికను రూపొందించి, దానిని భారత ఉక్కు మంతిత్వ శాఖకు అందజేసినట్లు సమాచారం. అయితే ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు సంబంధించి సంబంధిత మంతిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కొన్ని సందేహాలను నివృత్తి చేసుకునేందుకు గాను వివరాలను అడిగితే, దానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పందన కొరవడడంతో ఫ్యాక్టరీ ఏర్పాటు అటకెక్కింది. అందులో భాగంగా సంబంధిత అధికారులు జిల్లాలో ముడి ఇనుము (మాగ్నటైట్) లభ్యత లేదని పేర్కొన్నట్లు సమాచారం. ఆ మాటకొస్తే వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కూడా సంబంధిత జిల్లాలో ఇనుప ఖనిజ లభ్యత లేకపోవడంతో పక్క రాష్ట్రాల నుండి, విదేశాల నుండి కూడా ఇనుప ఖనిజాన్ని దిగుమతి చేసుకోవడం లేదా? మరి అక్కడ లేని కొరత ఇక్కడెందు కొచ్చిందనేది ఎవరికీ అంతుపట్టని వ్యవహారం. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత మంత్రిత్వశాఖకు అవసరమైన సమాచారం ఇచ్చి వెంటనే ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు, విభజన చట్టంలోని హామీలన్నీ నెరవేర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన కార్యాచరణ ప్రకటించాలి.

**అరకొర బడ్జెట్**

రాష్ట్ర విభజన జరిగిన తరువాత కేంద్ర ప్రభుత్వం 3 సార్లు బడ్జెట్ ప్రెట్టింది. కానీ రాయలసీమ ప్యాకేజీకి సంబంధించి గానీ, కడపలో ఉక్కు కర్మాగారానికి సంబంధించి, కరువును పారద్రోలేందుకు గాను నీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి గానీ ఎలాంటి నిధులు కేటాయించలేదు. ఇచ్చినా ఏదో నామమాత్రంగా సరిపెట్టారు. ఇదంతా చూస్తుంటే ఇచ్చిన ఆ ముక్తసరి నిధులు కూడా ఆ ప్రాంత అవసరాలు తీర్చుకొనేందుకు కాకుండా అవహేళన చేస్తూ ఇస్తున్నట్లుగా ఉంది. 2014-15 నుండి 2018-19 వరకు మొత్తం ఐదేళ్ళకు ప్రత్యేక అభివృద్ధి సాయం కింద రాష్ట్రంలోని రాయలసీమ, ఉత్తరాంధ్రలోని 7 జిల్లాలకు 24,350 కోట్ల ప్రతిపాదనలు పంపితే కేంద్రం 2015-16 అర్థిక సం॥రానికి గాను జిల్లాకు 50 కోట్ల చొప్పున 7 జిల్లాలకు 350 కోట్లు కేటాయించింది. ఈ విధంగా నిధుల కేటాయింపు జరుపుతూపోతే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఎన్ని సం॥రాలు పడుతుందో పాలకులకే తెలియాలి. 2016 మార్చిలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో కూడా రాయలసీమకు ఎలాంటి నిధులు కేటాయించలేదు. ఆర్థిక సం॥ చివరి రోజైన మార్చి 31, 2016న రాష్ట్రప్రభుత్వం సుదీర్ఘ చర్చలు జరిపి, రాష్ట్రం యొక్క గడ్డు పరిస్థితిని ఏకరువు పెట్టడంతో కేంద్రం 1800కోట్లు విడుదలకు అనుమతిస్తూ, తక్షణ సాయం కింద



900కోట్లు విడుదల చేశారు. ఇందులో కూడా రాయలసీమకు చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. రాష్ట్రానికి 1600 వేలకోట్ల రెవెన్యూ లోటు ఉంటే, ఈ ఆర్థిక సం॥రానికి కేవలం 500 కోట్లు విదిల్చారు.

**చివరిగా**

ఎక్కడ చూసినా ఆకలికేకలు, వలసల వ్యథలు, ఆత్మహత్యల పరంపర, ఎంతలోతు వేసినా చుక్క నీరులేని బోర్లు, సం॥రల కొద్దీ పంటకు నోచుకోని బీడు భూములు, డొక్కలు ఎండిన పశువులు, ముఖాలలో మచ్చుకైనా సంతోషం జాడ కానరాని మనుష్యులు, ఇది రాయలసీమ ముఖ చిత్రం. అలాంటి రాయలసీమ ప్రజలకు ఉపాధి అందించడం, వలసలను నిరోధించడం ప్రస్తుత ప్రభుత్వాల విహిత కర్తవ్యం. అందుకు రాయలసీమలో ఉక్కు కర్మాగారాన్ని స్థాపించడమే ఏకైక మార్గం. గతంలో ఆంధ్రులు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం వల్ల విశాఖ పట్నం ముఖచిత్రమే మారిపోయింది. 18 వేల శాశ్వత ఉద్యోగాలు, 30 వేల కాంట్రాక్టు ఉద్యోగాలతో అది ఆప్రాంత అభివృద్ధిలో కీలక పాత్రపోషిస్తోంది. కడపలో కూడా 25 వేల కోట్ల రూ॥ల పెట్టుబడులతో, నాలుగు వేల ఎకరాలలో 5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఉక్కు కర్మాగారం నిర్మిస్తే 10 వేల ఉద్యోగాలు ప్రత్యక్షంగానూ, 20 వేల ఉద్యోగాలు పరోక్షంగానూ లభించే అవకాశం ఉందని అంచనా. కాబట్టి కేంద్ర ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాలు పక్కనబెట్టి కడప ఉక్కు కర్మాగారాన్ని స్థాపించి, రాయలసీమ ప్రజల ఉపాధికి తోడ్పాటు నందించాలి. రాష్ట్రప్రభుత్వం కూడా ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వైఖరిని విడనాడి కేంద్రంపై ఒత్తిడి తేవాలి. "విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు" అయినపుడు కడప ఉక్కు కూడా సీమాంధ్రుల హక్కుగా భావించి ఆ ప్రాంత మేధావులు, నాయకులు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jabili+April+2016**

* * *